సంపుటి: 1 | సంచిక: 235 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 25 మార్చి 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

మోడీ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోంది

రాహుల్ గాంధీపై అనర్హత వేటు రాజ్యాంగ దుర్వినియోగమే: కేసీఆర్

- అనర్హత వేటు వేసి మోడీ పతనాన్ని కొని తెచ్చుకుంటున్నారు
- బీజేపీ దార్శర్గపు విధానాలను ప్రతిఘటించాలి
- బీజేపీపై సీఎం కేసీఆర్ ఫైర్
- వేటు తొందరపాటు అన్న మంత్రి కేటీఆర్

హైదరాబాద్,మార్చి24(యుదార్థవాది) కాంగ్రెస్ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని టీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోదీపాలన ఎమర్జెన్సీని పంచభూతాలందు కేసీఆర్ మండిపడ్డారు. చేస్తున్నది, దానికోసం కోసం ప్రతిపక్ష నాయకులపై అనర్హత వేటు మేం మోదీ పతనాన్ని కొని తెచ్చుకుంటున్నారని కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్పై అనర్హత వేటు వేయడంపై కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు. భారతీయ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోదీ నుదురు హానికారకానికి. నియంతృత్వానికి పరాకాష్ట. రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటును పైశాచిక చేయడమే. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ విలువలకు వేటుకాలం దాపురించింది. మోదీపాలన ఎమర్జెన్సీని పంచభూతాలందు ప్రతిపక్ష నాయకులను వేధించడం పరిపాటిగా మారిపోయింది. నేరస్థులు, దగాకోరులు కొనసాగుతున్నారు. ప్రతిపక్ష నాయకులపై అనర్హత వేటు మేం మోదీ పతనాన్ని కొనితెచ్చుకుంటున్నారని కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడంపై కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు. భారతీయ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోదీ నుదురు హానికారకానికి. నియంతృత్వానికి పరాకాష్ట. రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటును పైశాచిక చేయడమే. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ విలువలకు వేటుకాలం దాపురించింది. మోదీపాలన ఎమర్జెన్సీని పంచభూతాలందు ప్రతిపక్ష నాయకులను వేధించడం పరిపాటిగా మారిపోయింది. నేరస్థులు, దగాకోరులు కొనసాగుతున్నారు. ప్రతిపక్ష నాయకులపై అనర్హత వేటు మేం మోదీ పతనాన్ని కొనితెచ్చుకుంటున్నారని కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడంపై కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు. భారతీయ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోదీ నుదురు హానికారకానికి. నియంతృత్వానికి పరాకాష్ట. రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటును పైశాచిక చేయడమే. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ విలువలకు వేటుకాలం దాపురించింది. మోదీపాలన ఎమర్జెన్సీని పంచభూతాలందు ప్రతిపక్ష నాయకులను వేధించడం పరిపాటిగా మారిపోయింది. నేరస్థులు,

వైసీపీ ఎమ్మెల్యేలను కొన్న బాబు

ఒక్కో ఎమ్మెల్యేకు రూ.15 నుండి 20 కోట్లు

ఆనం, మేకపాటి, శ్రీదేవి, కోటంరెడ్డిలను సస్పెండ్ చేసిన వైసీపీ

అమరావతి మార్చి24 (యుదార్థవాది) ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్పై అధికార వైసిపి చర్యలకు దిగింది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అధికార వైసీపీకి చెందిన నలుగురు ఆసనసభ్యులపై ఆ పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. గురువారం జరిగిన ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్లో వీరు ఓటులుమించి క్రాస్ ఓటింగ్కు పాల్పడిన నలుగురు ఎమ్మెల్యేలను గుర్తించిన ఆ పార్టీ సస్పెండ్ చేసింది. అంతకుముందు క్రాస్ ఓటింగ్పై అంతర్గత విచారణ జరిపిన వైసీపీ.అనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, కోటంరెడ్డి శ్రీధర్రెడ్డిని సస్పెండ్ చేసింది. ఈ నలుగురు క్రాస్ ఓటింగ్కు పాల్పడ్డారనే అభియోగంతో వైసీపీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఏపీ అసెంబ్లీ మీడియా పాయింట్ నుంచి శుక్రవారం సాయంత్రం ఈ ప్రకటనను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో వీప్ ఉల్లంఘించి, క్రాస్ ఓటింగ్కు పాల్పడినందుకు ఆ నలుగురు ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తున్నాం. ఈ నలుగురు క్రాస్ ఓటింగ్కు పాల్పడినట్లు పార్టీ గుర్తించిందన్నారు. క్రాస్ ఓటింగ్పై అంతర్గత విచారణ జరిపాం. దర్యాప్తు తర్వాతే నలుగురిపై చర్యలు తీసుకున్నాం. చంద్రబాబు ఎమ్మెల్యేలను కొన్నారు. మాకున్న సమాచారం మేరకు డబ్బులు చేతులు మారినట్లు పార్టీ విశ్వసిస్తోంది. ఒక్కొక్కరికి రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్లకు చంద్రబాబు ఆఫర్ చేశారు. క్రాస్ ఓటింగ్ చేసిన వాళ్లకు టికెట్ కూడా ఇస్తామని టీడీపీ చెప్పి ఉండవచ్చు అని ఎమ్మెల్యే సజ్జల మీడియాకు వివరించారు. గతవ గడవకు రిపోర్టులో పాటు గెలవని ఎమ్మెల్యేలను గుర్తించి జగన్ ముందే హెచ్చరించారు. గెలవని వారికి చివరి నిమిషంలో చెప్పకుండా ముందే టిక్కెట్లు ఇవ్వరుర కుదరని చెప్పేశారు. ఈ కారణంగానే ఈ నలుగురు పార్టీ లైన్ దాటారని తెలిపారు.

సుప్రీం గడప దొక్కిన విపక్ష పార్టీలు

- దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్న కేంద్రం
- విపక్ష పార్టీల నేతలు లక్ష్యంగా విచారణలు
- ఏప్రిల్ 5న విచారణకు సుప్రీం అంగీకారం

న్యూఢిల్లీ,మార్చి24 (యుదార్థవాది) ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐ కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏప్రిల్ 5న విచారణ జరపనుంది. ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐ తప్పుడు కేసులు పెడుతోందని పేర్కొంటూ 14 విపక్ష పార్టీలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈడీకి అపరిమిత అధికారాలు ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. అరెస్టుకు ముందు, తర్వాతవి మార్గదర్శకాలు ఇవ్వాలని విజ్ఞప్తులు పిటిషన్లో విజ్ఞప్తి చేశాయి. జాబితాలు, ప్రాంతీయ మొత్తం 14 రాజకీయ పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఇలాంటిది గతంలో ఎన్నడూ జరగిన విధంగా శుక్రవారం జరిగిందని చెప్పుకోవచ్చు. ఈడీ, సీబీఐ సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై బీజేపీ అధికార పక్షం ఆయుధాలుగా వినియోగిస్తోంది. అందరికీ తమవైపు తిప్పుకోవడానికి, లేదా భయపెట్టడానికి ఈడీ, సీబీఐలను ఆయుధాలుగా వినియోగించి కేసులు పెట్టిస్తోంది. దీనికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలను

చంద్రబాబు హయాంలో 2 వేల కోట్ల కుంభకోణం

అసెంబ్లీ వేదికగా చంద్రబాబుపై జగన్ ఆరోపణలు

2లో..

అసెంబ్లీలో రెండు తీర్మానాలు

- ఎస్టీలుగా బోయ.. వాల్మీకి కులాలు
- దళితులుగానే దళిత క్రిష్టియన్ల గుర్తింపు

2లో..

2లో..

ఛలో విద్యుత్ సౌధ విజయవంతం

టీబీ రహిత భారత్కు కృషి చేస్తాం :మోదీ

- వారణాసిలో వన్ వరల్డ్ టీబీ సదస్సు
- హజరైన ప్రధాని నరేంద్ర మోదీ
- టీబీ వార్నిక నివేదిక విడుదల
- టీబీ నిర్మూలన సంబంధిత కార్యక్రమాల ప్రారంభం

2లో..

దమ్ముంటే క్యాంపస్ కు రండి

రేవంత్ రెడ్డి సవాల్

- ఓయూ క్యాంపస్లో జెఎసి దీక్షకు
- జెఎసి దీక్షకు అనుమతి లేదన్న పోలీసులు
- దీక్షకు వెళ్లకుండా కాంగ్రెస్ నేతల గృహనిర్బంధం

2లో..

ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. నమ్మిన విశ్వాసం కోసం ప్రజలు ధర్నాచౌక్ వద్ద నిరసనలు తెలియజేస్తారని, ఒకవేళ ఒకవేళ ధర్నాచౌక్ వద్ద అనుమతి ఇవ్వకుంటే ఎక్కడ చేసుకుంటారని ప్రశ్నించింది. అర్థికే 19 ప్రకారం నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందన్నారు. ధర్నాకు అనుమతి ఇస్తారా..? లేదా అనే విషయం తమకు తెలియజేయాలని హైకోర్టు ఆదేశించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కు నిట్ నోటీసులు జారీ చేస్తే సహకరించడం లేదని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహిళాదీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీజేపీ లీగల్ సెల్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇచ్చేలా పోలీసులకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ లో బీజేపీ పేర్కొంది.

సుప్రీం గడప దొక్కిన విపక్ష పార్టీలు

మొదటిపేజీ తరువాయి..

విదురల చేయాల్సిన అవసరం ఉందంటూ విపక్షాలు పిటిషన్‌లో పేర్కొన్నాయి. శుక్రవారం సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విపక్షాలు ఈ పిటిషన్లను వేశాయి. కేంద్ర దర్యాప్త సంస్థల దుర్వినియోగంపై 14 ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. మోదీ ప్రభుత్వం దర్యాప్త సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్లను స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం..ఏప్రిల్ 5న విచారణ చేపట్టేందుకు అంగీకరించింది. దర్యాప్త సంస్థలు.. కేవలం టిజెపి ప్రత్యర్థులే లక్ష్యంగా చేసుకుంటున్నా యని ఈ పిటిషన్‌లో ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. టిజెపిలో చేరిన అనంతరం ఆ నేతలపై కేసులు ఎత్తివేయడం కూడా జరుగుతోందని ఆ పార్టీలు తెలిపాయి. 95శాతం కేసులు ప్రతిపక్షాలపైనే నమోదయ్యా యని పేర్కొన్నాయి. అరెస్టుకు ముందు, తర్వాత దర్యాప్త సంస్థలు పాటిస్తున్న మార్గదర్శకాలు ఏమిటో తెలియజేయాలని ప్రతిపక్ష పార్టీలు పిటిషన్‌లో కోరాయి. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు తృణమూల్ కాంగ్రెస్, జనతాదళ్ యునైటెడ్ (జెడియు), సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి), శివసేన (ఉద్ధవ్ ఠాకరే వర్గం), నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి), ఆప్, భారత రాష్ట్రసమితి (బిఆర్‌ఎస్) టిఎంకెలు ఉన్నాయి.

మద్యనిషేధం హామీని మరచిన జగన్

ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ

అమరావతి,మార్చి24 (యుగార్థవాణి): టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన పేదల పథకాలను రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వం చిన్నిలలీను ఎందుకు రద్దు చేయదం లేదని టీడీపీ ఎమ్మెల్సీగా ఎన్నికైన పంచుమర్తి అనూరాధ ప్రశ్నించారు. సంఘర్ష యుద్ధ నివేదం హామీ ఏమయ్యిందన్నారు. టిడిపి ప్రజలకు మేలు చేసే పథకాలను తుంగలో తొక్కి..సంఘర్ష మద్యపాన నివేదం చేస్తామని చెప్పి..మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా తనకు అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి ప్రభుత్వం మొదలయ్యిందని..ఇక రానున్న రోజుల్లో వైసిపికి జనం ఊటా చెప్పడం ఖాయమని అన్నారు. అధికారంలోకి వస్తే మద్యపానం నిషేధిస్తామని మైన్ జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పంతొ నాలుగు దశల్లో మద్యం నిషేధిస్తామని మాట మార్చారని ఆరోపించారు. ప్రస్తుతం విస్తలవిడిగా మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం వస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కంటే తన సొంత జేబులకుకోట్లు రావడానికి మద్యం పాలసీని మార్చుకున్నారని జగన్‌ను ప్రశ్నించారు. శాసనసభలో జగన్ అవాస్తవాలు మాట్లాడారని తెలిపారు. ప్రజల పక్షాన పోరాడేందుకు యత్నిస్తుంటే తమ సభ్యులను అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేసారని పేర్కొన్నారు. ప్రభుత్వ మెదలు పంచి ప్రజలకు మేలు చేయాలనేదే తమ ఉద్దేశమని, ప్రజల ప్రాణాల రక్షణ కోసం టీడీపీ సభ్యులు చేస్తున్న పోరాటాలకు మద్దతు తెలుపాలని పిలుపునిచ్చారు.

యాదాద్రిలో వసంత నవరాత్రోత్సవాలు

యాదగిరిగుట్ట,మార్చి24 (యుగార్థవాణి) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అలయంలో శుక్రవారం నుంచి శ్రీ సీతారామ చంద్రస్వామి వసంత నవరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 2 వ తేదీ వరకు జరుగనున్న ఉత్సవాలు అనుబంధ శోభాయంలో అత్యత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.ఉత్సవాలు తొలిరోజు శుక్రవారం శ్రీ సీతారామ హనుమత్ మూలమంత్ర జపాలు, దశశాంతి పంచాహ్నిక పారాయణంతో అభిషేకాలు, ఆధ్యాత్మిక రామాయణ పారాయణం, అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. అలయ నిర్వాహక, ప్రధానార్చకులు , అర్చకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎన్. గీత, అధికారులు, యాత్రికులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో రెండు తీర్మానాలు

అమరావతి,మార్చి24 (యుగార్థవాణి) రెండు కీలక తీర్మానాలను ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. బోయ, వాల్మీకి కులాలను ఎస్టీల్లో, దళిత క్రైస్తియన్లను ఎస్టీల్లో చేర్చాలని తీర్మానం చేసింది. పొరుగురాష్ట్రాల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ రెండు తీర్మానాలూ కేంద్రానికి పంపుతున్నట్లుగా ఏపీ సీఎం జగన్ వెల్లడిరచారు. పొరుగురాష్ట్రాల్లో ఎస్టీల్లో చేర్చాలని బోయ, వాల్మీకి కులస్థులు తనను కోరారని జగన్ తెలిపారు. ఎస్సిలలో ఇచ్చిన హామీ మేరకు బోయ, వాల్మీకి కులస్థుల కోసం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశామని, రాయలసీమ జిల్లాల్లో ఆ కులాల అర్థిక, సామాజిక స్థితిగతులను ఏకసభ్య కమిషన్ తెలుసుకుని దన్నారు. ప్రభుత్వానికి నివేదిక అందించిందని, కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తీర్మానం చేశాం అని జగన్ తెలిపారు. ఈ మేరకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ రెండు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టింది.

మొదట సీఎం జగన్ స్వయంగా మాట్లాడుతూ.. బోయ, వాల్మీకి కుల స్థులను ఎస్టీల్లో చేర్చాలంటూ సభ ఎదుట తీర్మానించారు. ఈ క్రమంలో ఆయన ఇంకా మాట్లాడుతూ.. 'ఎస్టీలు నన్ను గుంటెల్లో పెట్టుకుని చూసుకుంటారు. నా ప్రభుత్వంలో వారికి అన్యాయం జరగదు. పొరుగుళ్లలో ఇచ్చిన హామీలు మేరకు ఈ తీర్మానాలి చన్నామని అన్నారు. ఇంకా తాను 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్రలో ఎస్టీల్లో చేర్చాలి బోయ, వాల్మీకి కులస్థుల కోరిక, ఎస్సిల్లో ఇచ్చిన హామీ మేరకు బోయ, వాల్మీకి కులస్థుల స్థితిగతుల కోసం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. రాయలసీమ జిల్లాల్లోని ఆయా కులాల అర్థిక, సామాజిక స్థితిగతులను ఏకసభ్య కమిషన్ తెలుసుకుని, ప్రభుత్వానికి కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే ఈ తీర్మాన ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.

టీబీ రహిత భారత్‌కు కృషి చేస్తాం:మోదీ

న్యూఢల్లీ,మార్చి24 (యుగార్థవాణి) ఇవాళ (మార్చి 24) ప్రపంచ టీబీ వ్యాధి నివారణ దినోత్సవం. ఈ సందర్భంగా వారణాసిలో నిర్వహించిన పని వర్తల్లో టీబీ నమూల్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. టీబీ రోగులనుతను సంబంధించిన పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 2023 సంవత్సరానికి గాను టీబీ వ్యాధి నిర్మూలనకు కూడా విదురల చేశారు. ఈ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ, మనుషైక కుటుంబం అనే సిద్ధాంతం భారత ముఖచిత్రాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. పాతకాలం నాటి ఈ ఆలోచన సమున్నత పరిష్కారంలో ఆధునిక ప్రపంచానికి దారి చూపుతుందని మోదీ పేర్కొన్నారు. భారత్ లో క్షయ వ్యాధి రహిత భారత్ కోసం కృషి చేస్తున్నామని అన్నారు. టీబీ రహిత భారత్ ఉద్యమంలో దేశ ప్రజలను భాగస్వాములను చేశామని తెలిపారు. 10 లక్షల మంది టీబీ రోగులను సామాన్య ప్రజలు దత్తత తీసుకున్నారని వివరించారు. టీబీ రహిత భారత్ ఉద్యమంలో భాగంగా దేశ ప్రజలు నుంచి 'నిక్షయ మిత్రలను ఆహ్వానించామని మోదీ వెల్లడించారు. చిన్న పిల్లలు కూడా టీబీ వ్యతిరేక పోరాటాన్ని ముందుకు తీసుకెతుకున్నారని తెలిపారు. 10 నుంచి 12 ఏళ్ల వయసున్న బాలలు కూడా నిక్షయ మిత్రలుగా ఏర్పడి టీబీ వ్యతిరేక పోరాటంలో పాలుపంచుకుంటున్నారని పేర్కొన్నారు. వారు తమ కిట్టీ బ్యాంకుల్లో పొదుపు చేసుకున్న డబ్బులతో టీబీ రోగులనుకు తమ వంతు సహకారం అందిస్తున్నారని ప్రధాని మోదీ వివరించారు. టీబీ రోగుల కోసం నిక్షయ మిత్రల సాయం రూ.1000 కోట్లు దాటిపోయిందని వెల్లడించారు. టీబీకి వ్యతిరేకంగా ప్రపంచంలోనే ఇంత భారీస్థాయిలో సామాజిక ప్రోత్సాహం లభించడం నూర్ని కిలిగిస్తోందని చెప్పారు. విదేశాల్లోని ప్రవాస భారతీయులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు.

దమ్ముంటే క్యాంపస్ కు రండి

హైదరాబాద్,మార్చి24 (యుగార్థవాణి) ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో జరుగనున్న నిరుద్యోగ దీక్షకు వెళ్లికీయకుండా కాంగ్రెస్ నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. రేవంత్ రెడ్డి..మల్లు రవి, అరంకి దయాకర్ తదిత రులను గృహనిర్బంధం చేశారు. దీనిపై కాంగ్రెస్ నేతలు మండిప డ్డారు. ఈ క్రమంలో ఉస్మానియా యూనివర్సిటీలో దీక్ష ఉద్రక్షత చోటుచేసుకుంది. టీఎస్ఎస్పీ పేపర్ లీక్ ఘటనకు వ్యతిరేకంగా చేపట్టిన నిరుద్యోగ మార్చ్, నిరసన దీక్ష నేపథ్యంలో విద్యార్థి సంఘాలు ఈ నిరసన దీక్షకు ప్రతిక్షక పార్టీల నేతలను ఆహ్వానించారు.జూబ్లి హిల్స్ లోని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి పాటు ముఖ్య నేతలు మల్లు రవి, అర్రంకి, చాపల కిరణ్ లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ ముందస్తు అరెస్టులను విద్యార్థి సంఘాల నేతలు ఖండిరచారు. సర్రుగా తీరును తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. మరోవైపు క్యాంపస్ లోకి బయట వ్యక్తులకు అనుమతి లేదని ఓయూ పీస్ స్పష్టం చేశారు. టీఎస్ఎస్పీ పేపర్ లీక్ తో రాష్ట్రంలోని నిరుద్యోగుల తీవ్ర ఖ్యాంతులు పడుతున్నారని విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఓయూలో ఏం జరగబోతుందన్న దానిపై టెన్షన్ వాతావరణం నెలకొంది. పేపర్ లీకేజ్ అంశంపై ఉస్మానియా విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లీకేజ్ భాధ్యులపై చర్యలు తీసుకోవాలని 24, 25వ తేదీల్లో ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు మహాదీక్షకు విద్యార్థులు పిలుపు నిచ్చారు. పేపర్ లీకేజ్ భాధ్యులైన టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్థన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని విద్యార్థుల డిమాండ్ చేసారు. నిట్టిలో ఉద్రిక్తతి విదారణ జరిపించాలని విద్యార్థులు పట్టుపడుతున్నారు. న్యాయపరంగా తాము పోరాటం చేస్తుంటే పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడమేంటని ప్రశ్నించారు. అటు క్యాంపస్ కి దగ్గర్ అన్ని గేట్లను ఓయూ సెక్యూరిటీ మూసివేశారు. ఎవరిని లోపలికి అనుమతించలేదు. మరోవైపు నిరుద్యోగ మార్చ్‌కు విద్యార్థి సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఓయూ పరిసర విద్యార్థులు భారీగా చేరుకున్నారు. దీక్షకు ఎలాంటి అనుమతి లేదంటూ పోలీసుల జేఏసీ నాయకులను అరెస్ట్ చేశారు. రెండు రోజుల పాటు క్యాంపస్ లో పై అలర్ట్‌ను ప్రక టించారు. ఇదిలావుంటే తమను గృహనిర్బంధం చేయడంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. పోలీసులను పంపి, నన్ను గృహనిర్బంధం చేయడం కాదు? కేసీఆర్,కేటీఆర్‌లకు దమ్ముంటే టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల కుంభకోణంపై ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సమక్షంలో చర్చకు రావాలి. మీరు సచ్చిలు రైతే, స్కాంలో మీ పాత్రలేకపోతే నా సవాలను స్వీకరించాలని అంటూ రేవంత్ ట్వీట్లో చేశారు. కాగా నిరుద్యోగ మహా దీక్షకు రేవంత్ హాజరు కావడంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇంటి వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. ఓయూ జేఏసీ దీక్షకు అనుమతి లేదంటూ.. రేవంత్ ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లకుండా అరెస్ట్ చేసేందుకు పోలీసులు అడ్డుకుని గృహనిర్బంధం చేశారు. అయితే ఓయూకు వెళ్లి తీరతానని రేవంత్ చెబుతున్నారు. దీక్ష జరిగి తీరుతుందని ఓయూ విద్యార్థులు స్పష్టం చేసారు. ఓయూకు వస్తే రేవంత్‌ను అడ్డుకుని తీరు తామని బీఆర్ఎస్ నేతృత్వంలోని విద్యుత్ సౌరుల పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలివచ్చారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యుత్ ఉద్యోగుల ధర్నాతో విద్యుత్ సౌధా పరసరాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. భైరతాబాద్ 'ఎంకాగుట్ట రోడ్డుపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్ ఉద్యోగులను నిలువరించేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు.

రాహుల్ సస్సెషన్‌పై భట్టి మండిపాటు

రాహుల్ గాంధీపై లోక్‌సభ వేటు చేయడాన్ని సిఎల్పీ నేత భట్టివిక్రమార్క ఖండిర చారు. టిజెపి దుర్మార్గపు పరకాష్ట అన్నారు. కేవలం లోక్‌సభలో కాంగ్రెస్ వాయిస్ లేకుండా చేయాలన్న కుట్ర కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ నేత జోడోయాత్రతో అధికార టిజెపిలో వణుకు పుట్టిందన్నారు. కాంగ్రెస్ సునక్క తగ్గదన్నారు. జిల్లాలో పెద్దిని గ్రామం నుంచి మొదలైన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క 123 కిలోమీటర్ల మేర పాదయాత్ర మూగింది. పెద్దపల్లిజిల్లా ప్రశ్నించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని సిట్ కార్యాలయానికి పిలవ డాన్ని భట్టి విక్రమార్క తప్పుబట్టారు. ఏప్రిల సమావారం కావాలంటే దర్యాప్త అధికారులు వారి సక్షకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తారు. పీసీసీ అధ్యక్షుడిని సిట్ కార్యాలయానికి పిలిపించడం అంటే ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, అసలు సూత్రధారుల కాపాడమే అని అన్నారు భట్టి. జనాల్లకి తప్పుడు సంకేతాలు పంపడం కోసమే రేవంత్ రెడ్డిని పిలిపించినట్లు అనిపిస్తోందన్నారు. ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నాయకులను భయపెట్టేలా, వారి గొంతు నులిమేలా చేయడం నియంత్యత్వాల పోకడలకు నిదర్శనమని అన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ సరస్సాధారణం అన్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. భాధ్యత రాహిత్యంగా వ్యాఖ్యలు చేసిన ఇంద్రకరణ్ రెడ్డి లాంటివారు మంత్రి పదవలో ఉండటం సిగ్గుచేటన్నారు. నిట్ అధికారుల దిరివింపులకు లొంగోద్ దిలేన్న భట్టి విక్రమార్క.. విద్యార్థుల కోసం పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సెక్రటరీలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు చేసిన పొరాట ఫలితంగానే సీఎం కేసీఆర్ పంటల పరిశీలనకు వెళ్లారన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క సీఎంలో కూడా పంట నష్టపరిహారం ఇవ్వలేదు. ఎన్నికల్లో ఓట్ల కోసమే సీఎం కేసీఆర్ పంట నష్ట పరిశీలన చేస్తున్నారన్నారు. కొమ్మిడెట్టగా పంట నష్టపరిహారం ఇస్తూ మీ పాలన ఇక చాలంటూ టీఆర్ఎస్‌ను ఉద్దేశించి కాంమెంట్ చేశారు.

ఛలో విద్యుత్ సౌధ విజయవంతం

హైదరాబాద్ మార్చి24 (యుగార్థవాణి) విద్యుత్ సౌధ ముందు తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ మహాధర్నాకు దిగారు. ధర్నాలో 30వేల మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. వీఆర్ఏలతో పాటు 29 డిమాండ్లను పరిష్క రించాలంటూ ధర్నాకు దిగారు. ఈ క్రమంలోనే ఖైరతాబాద్, పంజాగుట్ట మార్గం మూసివేశారు. దీంతో నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు వెల్లువెత్తాయి. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన 'ఛలో విద్యుత్ సౌధ' పిలుపునకు ఉద్యోగుల నుంచి విపరీత మైన స్పందన వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులంతా ఆందోళనలో పాల్గొన్నారు. ఇసుకేస్తే రాలనంతగా విద్యుత్ సౌధ ప్రాంతం జనంతో కిక్కిరిసిపోయింది. స్థానికుల్ని, అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. ఉద్యోగుల ధర్నాకు పలు రాజకీయ పార్టీలు సైతం మద్దతు తెలిపాయి. తమ సమస్యల పరిష్కారం కోరుతూ విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ సౌధాలో మహాధర్నా నిర్వహించారు. వేతన సవరణ, అర్థిఇన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన ఛలో విద్యుత్ సౌధ పిలుపు మేరకు ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధకు పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలివచ్చారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యుత్ ఉద్యోగుల ధర్నాతో విద్యుత్ సౌధా పరసరాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. భైరతాబాద్ 'ఎంకాగుట్ట రోడ్డుపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్ ఉద్యోగులను నిలువరించేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు.

గౌతమ్ నగర్, మార్చి 24 (యదార్థవాది): మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాగూడ పవన్ మోటార్స్ దగ్గర స్థానిక గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీవాసుల కోరిక మేరకు వర్షానికి డ్రైనేజీ పొంగిపోవడంతో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార లోపం తోనే అనారోగ్యం

గార్ల, మార్చి 24 (యదార్థవాది): పోషక ఆహార లోపమే అనలైన అనారోగ్యమని పోషక ఆహారంతోనే ఆరోగ్య భద్రత లభిస్తుందని సూపర్వైజర్ గోపమ్మ పేర్కొన్నారు. మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వరకు నిర్వహించే పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గార్ల మండల పరిధిలోని పుల్లూరు గ్రామ పంచాయతీ అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం గర్భిణీలకు సీమంతాలు చిన్నారులకు అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు బిడ్డ తల్లి క్షేమం కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు రోగ నిరోధక శక్తి పెంపొందించే విధంగా పోషక ఆహారాన్ని అందించాలన్నారు గర్భిణీ స్త్రీలు బాలింతలు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలసి పోషణ పక్షంపై ప్రతిజ్ఞ చేశారు అనంతరం పోషణ పక్వాడ్ మిల్లెట్స్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సూపర్వైజర్ గోపమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విభజన హమిలను అమలు చేయాలి

సిపిఐ అధ్వర్యంలో నేటి నుండి ప్రజా పోరు యాత్ర

గార్ల, మార్చి 24 (యదార్థవాది): ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి రెడ్డి అన్నారు. గార్ల మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జంపాల వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపిలో పోలవరం ప్రాజెక్టు, తెలంగాణలో బయ్యారంలో ఉక్కు కర్మాగారం, ఖాజీపేటలో రైల్వే కోచ్ కార్మాగారం, ములుగులో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో పేర్కొన్నారు. అయోధ్య రామయ్య పరిసర ప్రాంతంలో ఉన్న 7 మండలాలు తెలంగాణ లో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది.ప్రయివేటికరణే బిజెపి లక్ష్యంగా పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ సిపిఐ పార్టీ మండల నాయకులు పళ్ళా కోటేష్ మాగంలోకేష్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర హక్కుల సాధనకు పోరాటం

వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వరికుప్పల

మునుగోడు, మార్చి 24 (యదార్థవాది): వడ్డెర హక్కుల సాధనకై పోరాడాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులువరికుప్పల ముత్యాలు అన్నారు.శుక్రవారం మునుగోడు నియోజకవర్గంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలక ప్రభుత్వాలు తెలంగాణ వస్తే, మన బ్రతుకులు మారుతాయని ఎన్నో కలలు గన్న తెలంగాణలో వడ్డెర బ్రతుకులు మారలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా హక్కులు సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. మా వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పాలని వారు డిమాండ్ చేశారు. వడ్డెరల ఐక్యతం కొరకు పోరాటం చేస్తామనివారు అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ఇరిగిండ్ల సిద్దయ్య, వడ్డెర సంఘం మండల నాయకులు చిరంజీవి, వడ్డెర కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సాపూర్, మార్చి 24 (యదార్థవాది): సర్చ్ ఉద్యోగులకు వేతనం పెంచినందుకు కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఐకెపి ఉద్యోగులు ఎమ్మెల్యేతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఐకెపి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. మాట్లాడుతూ మహిళా సంఘాల అభ్యున్నతి కోసం ఐకెపి ఉద్యోగులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాల అభ్యున్నతి కోసం రుణాలు పొందడానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సంగమేశ్వర్, సిఎ.రమేష్, నాగరాజు, శ్రీనివాస్, తదితరులున్నారు.

బషీరాబాద్ లో హాత్ సే హాత్ జోడో యాత్ర

ఏఐసిసి సభ్యులు ఎం.రమేష్ మహారాజ్

తాండూరు, మార్చి 24 (యదార్థవాది) కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామీణ ప్రాంతాలు అన్ని విధాల అభివృద్ధి చెందాయని ఏఐసీసీ సభ్యులు రమేష్ మహారాజ్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని ఏక్ మై గ్రామం నుండి హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ఏఐసీసీ సభ్యులు యం. రమేష్ మహారాజ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో, కార్యకర్తలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మైల్వార్, కంసాన్పల్లి, నీళ్లపల్లి తదితర గ్రామాలకు పర్యటించి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో కనిపిస్తున్నాయని వివరించారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు దర్శనమిస్తున్నాయని తెలిపారు. ఆనాడు బషీరాబాద్ మండలం నుండి మండల పరిధిలోని గ్రామాలకు ప్రజలు వెళ్లాలంటే కాలిబాట ఉండేదని గుర్తు చేశారు. స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు ఆధ్వర్యంలో ఆనాడు ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం చేయించారని తెలిపారు. తద్వారా గ్రామాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కలిగిందని వ్యాఖ్యానించారు. మళ్లీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తం చంద్, నర్సింలు సార్, నర్సిరెడ్డి, బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కలాల్ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ ను క్షయ రహితంగా నిర్మిద్దాం

నరసప్పగూడలో టీబీ వ్యాధి పై అవగాహన సదస్సు

నందిగామ, మార్చి 24 (యదార్థవాది): జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నందిగామ మండల పరిధిలోని నరసప్పగూడలో అంగన్వాడి కార్యకర్తలు జి.శోభారాణి,సౌభాగ్య,గ్రామ సెక్రెటరీ జానకిరామ్ ఏఎన్ఎం కార్యకర్తల ఆధ్వర్యంలో టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ను క్షయ రహితంగా నిలిపేందుకు ఈ అవగాహన సదస్సులను చేపట్టామని తెలిపారు.క్షయ వ్యాధి వలన కొద్ది నెలల తేడాలో ఆకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం, రాత్రి పూట స్వల్పస్థాయిలో జ్వరం రావడం, జ్వరం వచ్చినప్పుడు బాగా చెమట పట్టడం, నెలల తరబడి తగ్గని దగ్గు వంటివి ముఖ్యమైన రోగలక్షణాలు ఉంటాయన్నారు. క్షయ జబ్బు ఉన్నవారు దగ్గినా, తుమ్మినా లేదా పూసినా, గాలి ద్వారా వేరే వారికి అంటుకుంటుందన్నారు. క్షయ నివారణ ఎలా..? క్షయ రెండు రకాలుగా ఉంటుంది. గుర్తించిన వెంటనే 6 నెలల వరకు మందులు వాడితే పూర్తిగా నివారణ అయ్యే అవకాశం ఉంది. రెండోది మొండి క్షయ. ఇది కొంచెం దీర్ఘకాలం ఉంటుంది. మందులు నిరంతరం వాడాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 17 నుంచి 24 వరకు క్షయవారోత్సవాలు నిర్వహించాం. దగ్గు, జ్వరం ఉన్న వారికి తప్పనిసరిగా టెస్ట్ జరిగేలా చర్యలు తీసుకున్నాం. క్షయ సోకిన వారికి కేంద్ర ప్రభుత్వం నిక్షయపాత్ర యోజన కింద ప్రతి రోగికి నెలకు రూ.500 చొప్పున ఆర్నెళ్లు అందిస్తుంది. కొత్తగా పిఎంటిబిఎంఎ పథకం ద్వారా స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల యజమానులు, ఉద్యోగుల నుంచి స్వచ్ఛందంగా పౌష్టికాహారం కోసం నెలకు రూ.700 అందజేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్ అంగన్వాడి టీచర్లు జి.శోభారాణి,సౌభాగ్య,గ్రామ సెక్రెటరీ జానకిరామ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ యాత్రతో బిజెపిలో వణుకు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, మార్చి 24 (యదార్థవాది) రాహుల్ గాంధీ ప్రజల సమస్యలు ప్రశ్నిస్తే అనర్హత వేటు వేయడం సరి కాదని అన్నారు. శుక్రవారం పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా మహా ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పదవులు ముఖ్యం కాదనీ ప్రజల సమస్యలు ప్రదానమన్నారు. పార్లిమెంట్‌లో ప్రజా సమస్యలపై రాహుల్ గాంధీ బీజేపీని ప్రశ్నించిద్దనే అనర్హత వేటు వేయటం సిగ్గు చేటని తెలిపారు. దేశంలో పెరిగిన ధరలకు కారణం బిజెపి అన్నారు. పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరల పై, దేశాన్ని కుదిపేస్తు సామాన్యుల బతుకులు దుర్భరం చేసింది బిజెపి ప్రభుత్వమన్నారు. ఆదాని -హిండెన్ బర్గ్ అంశం పై పార్లమెంటల్ లో మాట్లాడొద్దనే ఉదేశం తోనే బీజేపీ ప్రయత్నం చేసిందనీ అందులో భాగమే ఈ వేటు అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి పదవులు కాదు ముఖ్యం ప్రజల సమస్యలే ముఖ్యం. దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రాణాత్యాగాలు చేసిన కుటుంబం వారిది తెలిపారు.ఎంపీ పదవిపై అనర్హత వేటు వేస్తే ప్రశ్నించడం ఆపేస్తారని బీజేపీ భావిస్తే పొరపాటేనన్నారు. బీజేపీ రాహుల్ గాంధీ వేసే ప్రశ్నలకు బయపడి సూరత్ కోర్టు వేసిన రెండేళ్ల శిక్షను అవకాశంగా తీసుకొని అనర్హత వేటు వేశారు. రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా, నాయకుడిగా మేము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తోపాజి అనంత కిషన్, మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరా ములు. సదాశివపేట మండలం అధ్యక్షుడు సిద్దన్న, నాయకులు ఉదయ్ కుమార్, కృష్ణ రాజు జార్జ్ కంది కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యులకు.. అవార్డులు అందజేసిన కలెక్టర్

వికారాబాద్, మార్చి 24 (యదార్థవాది) : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ అధ్యక్షతన, జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవిందర్ యాదవ్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా మహావీర్ వైద్య కళాశాల నర్సింగ్ విద్యార్థులతో, బృంగి పాఠశాల విద్యార్థులతో డాక్టర్లు, వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్ నారాయణరెడ్డి హాజరై జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. క్షయ వ్యాధి నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ అధ్యక్షతన, జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవిందర్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రతిభా కనబరిచిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి అవార్డులు అందించు కార్యక్రమం నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పాల్గొని వైద్య సేవలు అందించడంలో ప్రతిభ కనబరిచిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి అవార్డులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ ప్రదీప్, జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ సాయిబాబా, డాక్టర్ చంద్రప్రియ, జిల్లా పరిధిలోని వివిధ ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన కల్పించిన చైర్మన్

కీసర, మార్చి 24 (యదార్థవాది) నాగారం మున్సిపాలిటీ పరిధిలోని విజయపురి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించి పిల్లలు వారి తల్లీ తండ్రులతో కలిసి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి,స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనిత రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ రజని,రమా, అనురాధ సునీత స్వరూప మహేశ్వరి,హెల్త్ సూపర్ వైజర్ రాముండీదేవి,ఆశ వర్కర్స్ వాణి, సరిత, ఎస్ జి హెచ్ రజిత కాలనీ వాసులు సత్యంరాజు,కొత్త గోపాల్ రెడ్డి,చెండి శ్రీనివాస్, సోమరాజు, రమేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కంటి వెలుగు కరపత్రాలు

దేవరుప్పుల, మార్చి 24 (యదార్థవాది): దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు 29వ తేదీన కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేయ బడుతుందని ఆహ్వాన పత్రము గ్రామంలో గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరిగి ఆహ్వాన పత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు వారు ఎక్కడ నివసిస్తున్న ఏమి చేస్తున్నా ఏ కంటి సమస్య ఉన్న వారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోనికి తేవడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ కంటి వైద్యం అందుబాటు లోనికి తీసుకు రావడానికి కంటి వెలుగు ద్వారా ఉచిత కంటి వైద్యం శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున కంటి సమస్యలు ఉన్నవారు మన వద్ద జరిగే ఉచిత కంటి పరీక్షా శిబిరంలో పాల్గొనగలరు. ఇందులో ఉచితంగా మందులు కళ్లద్దాలు ఇవ్వబడును. గ్రామ ప్రజలందరూ తప్పక వినియోగించు కోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ కొండ చిన్న బుచ్చిరెడ్డి, వార్డ్ మెంబర్స్ గర్దాస్ రాములు, కొంగరి రాములు, జోగు సోమరాజు, అటికం ఎల్లమ్మ, రాపాక సోమనసమ్మ, చింతల రేణుక, హెల్త్ అసిస్టెంట్ దేవేంద్ర, ఎమ్ఎల్ఎచ్ పి జెసిక, గ్రామ కార్యదర్శి గొరిగి సంపత్ కుమార్, అంగన్వాడీ ఉపాధ్యాయులు మేకపోతుల రేణుక, కొమ్ము మంగ, చింతల శ్రీలత, సిఎలు మేడ స్వామి, దాసగాని మహేశ్వరి, ఆశ వర్కర్స్ మాధవి, శారద, హారిక, వారాల సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి తీరుపై కాంగ్రెస్ నిరసనలు

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి

దేవరుప్పుల, మార్చి 24 (యదార్థవాది) దేవరుప్పుల మండలం టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి దేవరుప్పుల మండలం, సీతారామపురం గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి,మూతికి నల్లగుడ్డలు కట్టుకొని శాంతియుత మౌన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ది కృష్ణ మూర్తి మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీనీ సూరత్ కోర్ట్ లో పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్ష పడేలాచేసి బిజెపి నాయకులు క్షణికానందం పొందుతున్నారని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ సాక్షిగా నల్ల బ్యాడ్జిలతో ఈ అంశంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాంతి యుత మౌన నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉప్పుల సురేష్ బాబు,ఎంపిటిసి మహ్మద్ జాకీర్ హుస్సేన్, ఎస్టిసెల్ అధ్యక్షులు భూక్యా సజ్జన్,మైనారిటీ సెల్ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్,గ్రామ పార్టీ అధ్యక్షులు వరికెల ధర్మాజి,యూత్ అధ్యక్షులు బొనగిరి యాకస్వామి,సీనియర్ నాయకులు బస్వ సత్తయ్య, వరికేల రతన్,పులిపంపుల భాస్కర్,సంగీ రవి,యూత్ నాయకులు ఉప్పుల అనిల్, ఉప్పుల ప్రకాష్,కొంగరి ఉమేశ్,చింత శ్రీకాంత్,జిలుకర కిషన్,తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం, మార్చి 24 (యుదార్థవాది): తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలోని గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ సర్వసాధ్య సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజా ప్రతినిధులను,అధికారులను సత్కరించి మాట్లాడారు.గత ప్రభుత్వంలో గ్రామాలు ఎన్నడూ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం పల్లెప్రగతిని ప్రవేశపెట్టి అన్ని రంగాల్లో కొనసాగుతుండటం అందరి కృషి ఫలితమన్నారు.పాత ఇండ్లను కూల్చిపెట్టి,అన్ని వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యాలు కూడా మెరుగుగా ఉంటున్నాయని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు,మెరుగైన సౌకర్యాలు ఉండటం వల్ల 19పథకాలు తెలంగాణలోని మున్సిపల్ కేంద్రాలకు కేంద్రం తరపున రావడం జరిగిందన్నారు.అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటీసీలు,పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛ తెలంగాణ పురస్కారాలు, దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సేషనల్ అవార్డులను అందజేసి ఘనంగా సత్కరించారు. మండలంలోని శంకరమ్మ పేటలో గొవిందపోళ్లి గ్రామస్థులు ముగ్గురికి ప్రభుత్వం తరపున ఇండ్లపట్టాలు పంపిణి చేశారు.అంతకు ముందు కొన్నూర్ తాండ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి జున్ను పద్మావతమ్మ, జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, తహశీల్దార్ నరేందర్, ఎంపిడిఓ నాగేందర్,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం ఛలో పార్లమెంట్

మదనాపురం, మార్చి 24 (యుదార్థవాది): ఈ నెల 30 31న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అంబేద్కర్ జాతర కమిటీ మండల అధ్యక్షులుకురుమూర్తి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. టి.ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మార్చి 30, 31న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో చట్టబద్ధత చేయాలని మహిళా బిల్లును ఆమోదించాలని నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆర్.ఆర్ రాష్ట్ర అధ్యక్షులు రాయకంటి రాం రాను మాదిగ, టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సింగిరెడ్డి వరమేశ్వర మాదిగ ఆధ్వర్యంలో నిరసన, ధర్నాకార్యక్రమాలు చేపట్టనున్నారు ఈ కార్యక్రమని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మదనపురం మండల కేంద్రంలో ఛలో ఢిల్లీ కరపత్రాలను మదనాపురం మండల అధ్యక్షులు పల్లెపాగ కురుమూర్తి, జిల్లా ఇన్చార్జి అవరరెంత విజయ్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం మాదిగ మాదిగ ఉపకులాలకు వర్గీకరణ బిల్లు పెట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన పంద రోజులలో వర్గీకరణ బిల్లు పెడతామని మాదిగలకు హామీ ఇచ్చినేడు హామీని విస్మరించారని వారన్నారు.మాదిగల చిరకాల ఆకాంక్ష అయినటువంటిప్పటి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టి ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ వేమున్న, పరుశురాం, మహేష్, నాగరాజు, వెంకటన్న, ఎస్ సవరయ్య, ఎస్ ఆంజనేయులు, రాజేందర్, చరణ్, అశోక్, శివ, పృథ్వీరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న సర్పంచులు

అభినందించిన ఎంపీపీ కరుణ

తాండూరు, మార్చి 24 (యుదార్థవాది): బషీరాబాద్ మండలంలోని 36 గ్రామపంచాయతీలకు గాను 18 గ్రామపంచాయతీలు 27 ఉత్తమ పంచాయతీలుగా జాతీయ పంచాయతీ అవార్డులు అందుకోవడం అభినందనీయమని, సర్పంచులు, కార్యదర్శుల సేవలను ఎంపీపీ కరుణ అభినందించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సమావేశపు మందిరంలో మండల అభివృద్ధి అధికారి యం. రమేష్ ఆధ్వర్యంలో ఉత్తమ పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి హాజరై ఉత్తమ పంచాయతీ సర్పంచ్లకు, కార్యదర్శులకు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలను అందించారు. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తమ పంచాయతీ సర్పంచ్ లకు కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి యం. రమేష్ మాట్లాడుతూ జాతీయ పంచాయతీ అవార్డుల ఎంపికలో వివిధ శాఖల అధికారులు న్యాయ నిర్ణేతగా ఉండి, పంచాయతీ సేవలను పారదర్శకంగా పరిశీలించి ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, కార్యదర్శులు, మండల అభివృద్ధి అధికారి కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.



బాలాపూర్, మార్చి 24 (యుదార్థవాది): ప్రతిపక్షాల గొంతునొక్కుతున్న కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీకి వచ్చే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రంగారెడ్డి పీసీసీ అధ్యక్షులు చల్ల నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మోడీ డిష్టిబొమ్మ దగ్గర చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చల్ల మాట్లాడుతూ 2019 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సభలో మోడీపై ఆరోపణలు చేసిన షేక్పల్కి ఎఐసీసి అగ్రనేత రాహుల్ గాంధీని మోడీ కోర్టు పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ శాంతి యుత నిరసనల, గాంధీ విగ్రహం వద్ద మౌన నిరసన దీక్షలు నిర్వహించి నరేంద్ర మోడీ డిష్టిబొమ్మ దహనం చేశారు. బీజేపీ అణచివేతలపై తీవ్రరూపే తగిన బుద్ధి చెప్తామని, నరేంద్ర మోడీ ప్రభిష్వత్తం గొంతు నొక్కుతున్నారన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలలో రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు నరేంద్ర మోడీ సమాధానాలు చెప్పలేక తెల్ల మొఖం వేశారని, కావాలని కక్షపూరితంగా ప్రతిపక్షాలపై దొంగ కేసులు పెట్టి వేధిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖ్రుష్ణ పట్టిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసి అధికారంలోనికి రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఎర్రోటి అమరేందర్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దిగిరంత పారిజాత నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు బాబు, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేటర్లు చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ పుట్ట గల జగన్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలా శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సుభాన్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, కంటెన్షియల్ కార్పొరేటర్ సిద్దు చారి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, బత్తరాజు భాస్కర్, యువ నాయకులు ప్రైజ్ శేఖర్ రెడ్డి, పరుశరాం, బాలయ్య, హనుమంతు, వుప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

సర్వే జరిగేంతవరకు పనులను ఆపండి

- **నిర్మాణ దారులకు అర్హిమో అదేశం**
- **దళితుల భూమిని కాజేస్తున్న రియల్ మాఫియా: రాజేందర్**

హనుమకొండ, మార్చి 24 (యుదార్థవాది): హసన్పర్తి మండలంలోని దేవన్నపేట (సుబ్బాయపల్లి) గ్రామంలో సర్వే నెంబర్ 190లో గత కాంగ్రెస్ ప్రభుత్వం దళిత నిరుపేద కుటుంబాలకు 13 ఏకారాల 26 గుంటల భూమిని భూమిని ప్రభుత్వం అసైన్డ్ చేసింది.అమాయక దళిత కుటుంబాలను మాయ మాలు చెప్పి అట్టి భూమిని కాజేయాలని, భూములను అమ్మినట్టు నకిలీ పత్రాలను సృష్టించుకోని,వ్యవసాయ సాగుభూమిని ప్లాట్లుగా మార్చి కోట్ల రూపాయలను గడిస్తున్న రియల్ మాఫియాపై తక్షణమే చర్యలు తీసుకోని,అసైన్డ్ పరుల భూములను కాపాడాలని 190 సర్వే నెంబర్లో ఉన్న అసైన్డ్ భూమిని శుక్రవారం ఫిల్డ్ విజిట్ చేసిన సందర్భంగా డివిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిచుంచు రాజేందర్ అర్హిమో వాసుంధర కి,హసన్పర్తి తహసీల్దారు బండి నాగేశ్వరరావుకి, ఎడి సర్వేయర్ కి బాధితులతో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా అర్హిమో వాసుంధర మాట్లాడుతూ 190 సర్వే నెంబర్ లో ఉన్న భూమిని మొత్తం సర్వే చేసి హద్దులు నిర్ణహించేవరకు అసైన్డ్ భూమిలో ఎలాంటి నిర్మాణం చేయరాదని,మీ దగ్గర ఎలాంటి ఆధారాలున్న కలెక్టర్ కార్యాలయంలో దృవపత్రాలతో కలవాలని సూచించారు.అసైన్డ్ ధారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూ బాధితులు నందేల రత్నం,నందిపాక భాగ్యమ్మ,జున్ను వరంక్యోతి, పాలేపాక ఆశోక్,నందిపాక ఇస్తారి,నందెల మార్త,తిక్క రాధ, నందెల పాలు, త్రీనివాస్, తిక్క ప్రవీణ్,సురేష్,,నందెల అయిలమ్మ,నందెల కొమురమ్మ, నందిపాక రాధ,మరియమ్మ,నిర్మల, కట్టయ్య ,శిక్షవతి, రక్షాకర్, ఎంకన్న,అనిల్,కృష్ణ,హారీష్,బాబు,దేవిక, శ్యామల, రజిత, బాగ్య, సారంగపాణి,స్వామి,రేణు,తదితరులు పాల్గొన్నారు.

చరిత్రాత్మక వేతన ఒప్పందం కుదురుస్తాం

ఎంఆర్ఎఫ్ యూనియన్ సిఐటియు అభ్యర్థి చుక్కా రాములు

సంగారెడ్డి, మార్చి 24 (యుదార్థవాది): రాష్ట్రం జిల్లాలో ఎళ్లరలేని విధంగా ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో గతంలో కంటే మెరుగైన చారిత్రాత్మక వేతన ఒప్పందం చేస్తామని ఎం ఆర్ ఎఫ్ సి ఐ టి యు కార్మిక సంఘం అధ్యక్షుడు చుక్క రాములు అన్నారు.శుక్రవారం పరిశ్రమ ముందు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీలో పనిచేసే రిటైర్మెంట్ అయిన కార్మికులకు రిటైర్మెంట్ బెన్ఫిట్ కల్పిస్తామని అన్నారు.కార్మికులకు అందరికీ ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కార్మికులకు నిత్యం అందుబాటులో ఉంది సేవ చేస్తామని, టిఆర్ఎన్ఏపీ కలిసి రావడం మంచి పరిణామమని పేర్కొన్నారు. ఈనెల 28న తేదీన ఎంఆర్ఎఫ్ ఎన్నికల్లో చుక్క గుర్తుకు ఓటు వేసి అలపరిచాలని తెలిపారు.ఈ కంపెనీలో రెండు అగ్రివిలను చేసి కార్మికులకు అనేక రకాల సౌకర్యాలను కార్మికులకు అందజేశామని అన్నారు.రిటైర్మెంట్ అయ్యే కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పిస్తామని తెలిపారు. 2017 సంవత్సరంలో ఉచిత మెడికల్ సౌచింపిన చరిత్ర సిఐటియుదని అన్నారు .పరిశ్రమలో కార్మికులకు పని భారం పడకుండా మంచి వేతన ఒప్పందం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాలోనే అనేక పరిశ్రమలలో కూడా ఇప్పటికే కార్మికులకు మంచి వేతన ఒప్పందాన్ని చేశామని అన్నారు.కార్మికుల సంక్షేమం ఉద్యోగ భద్రత కోసం పనిచేసే సంఘం సిఐటియు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి రాష్ట్ర నాయకులు మల్లికార్జున్,టి మల్లేశం సి ఐ టి యు జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్ సాయిలు, ఎంఆర్ఎఫ్ సిఐటి యూనియన్ నాయకులు నర్సిలు కృష్ణమూర్తి సంతోష్ కుమార్ రాజు ఆశోక్ టి ఆర్ ఎన్ కే వి యూనియన్ నాయకులు రాములు బాగా రెడ్డి రేవనప్ప పాల్గొన్నారు.

పేరేపల్లిలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

కారేపల్లి, మార్చి 24 (యుదార్థవాది): కారేపల్లి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ నాయకత్వంలో కారేపల్లి బిఆర్ఎస్పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో పేరేపల్లి, మాధారం, గుంపెళ్ల గూడెం, కొత్త తండా, మంగళి తండా, రామోజి తండా, భాగ్యనగర్ తండా, గుట్టకింద గుంపు, పొలంపల్లి, ఉసిరికాయల పల్లి పది గ్రామ పంచాయతీల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ హాజరయ్యారు. ముందుగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన సందేశాన్ని పార్టీ శ్రేణులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు, బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన సందేశం కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిందని అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధుల అందరూ నిత్యం ప్రజల్లో ఉండాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. గ్రామాల వారిగా ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతున్న లబ్ధిదారులను గుర్తించి వారిని కలిసి వివరించాలన్నారు. పార్టీర్ బూత్ స్థాయి నుండి బలోపేతం చెయ్యాలని, కెసిఆర్ సారధ్యంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను బిఆర్ఎస్ పార్టీ గుర్తిస్తుందన్నారు. కార్యకర్తలను ప్రతి ఒక్కరినీ రిక్షుల కార్యకులుకుంటానన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎవరు ఎప్పుడు చెయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని నడిబొడ్డున హుస్సేన్ సాగర్ దగ్గర 120 అడుగుల ఐదుగు బలమీన పద్దాల ఆళాశ్చీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏప్రిల్ 14నఆయన జయంతిసందర్భంగాఆవిష్కరించ బోతున్నమన్నారు. ఏప్రిల్ 30న తెలంగాణ రాష్ట్ర పరిపాలన సూతన అంబేద్కర్ సచివాలయాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని త్రీనివాస రావు, వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, దిశా కమిటీ సభ్యులు సర్పంచ్ బాబోత్ కుమార్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఏఎంసి డైరెక్టర్ వాంకుదోత్ నరేష్, పది పంచాయితీల సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, భగాం నాగేశ్వరరావు, అదప వుల్లరావు, నర్సింగ్ త్రీనివాస్, బత్తుల త్రీనివాస్, ముత్యాల వెంకట అప్పారావు, సొసైటీ డైరెక్టర్లు, మండల అనుబంధం సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మదనాపురం, మార్చి 24 (యుదార్థవాది): పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇండ్లు,దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని సిపిఎం పార్టీ మదనాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి నాయకులు వినతి పత్రం అందజేశారు. మదనాపురం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ మందిరంలో జరిగిన సమావేశంలో దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డిని కలిసి ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.రాజు మాట్లాడుతూ మండలంలో ఇంట్ల స్థలాలు ఇండ్లు లేక పేదలు అనేక సమస్యలతో పూరి గుడిసెల్లో నివసిస్తున్నారని అలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో నెంబర్ 58, 59 ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో పట్టాలు ఇచ్చి ఇండ్ల స్థీం మండలం నేతాలను ఎమ్మెల్యే కు తెలియజేసారు.దళితులందరికీ దళిత బంధు ఇచ్చి దళితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే ను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఇంట్ల స్థలాలు ఇండ్లు లేని పేదలు వారి కోసం దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులు పరిశీలించి వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,ఎంపీపీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ జగదీష్ గౌడ్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,మండలం అధ్యక్షులు యాదగిరి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు,సిపిఎం పార్టీ నాయకులు వెంకట రాములు,వెంకటేష్ చెన్నయ్య చిరంజీవి. మణి వర్ధన్ సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరాయపల్లిలో ప్రారంభమైన కంటి వెలుగు

కొండపాక, మార్చి 24 (యుదార్థవాది): కొండపాక మండలం గిరాయపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారం ప్రారంభించిన సర్పంచ్ సంజీవరెడ్డితో కలిసి పాల్గొన్న ఎంపీపీ రాగాల సునీత. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా కంటి చూపుతో ఇబ్బంది పడకుండా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొని 18 సంవత్సరాలు నిండిన మహిళలు నుండి పండు మునిలి వరకు ప్రతి ఒక్కరిని పరీక్షించి వారికి ఉచితంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో కంటి అద్దాలు ఇవ్వడమే కాకుండా అవసరమున్న వారికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుంది అన్నారు. ఇప్పటివరకు కొండపాక పీహెచ్ సి పరిధిలో 7022 మందికి కుకునూరు పల్లి పి హెచ్ సి పరిధిలో 5982 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇప్పటివరకు 3750 మందికి కంటి అద్దాలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైతఖండ సమితి గ్రామ కో ఆప్షనెట్ నసీరుంహొరెడ్డి ఉప సర్పంచ్ జీల మల్లేశం బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి వెంకట స్వామి నాయకులు నారాయణ డాక్టర్ శ్రీకాంత్ సర్పంచ్ కార్యదర్శి యాదగిరి వార్డు సభ్యులు మేక మల్లేశం రమ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సర్పంచుల కృషి

ఎంపీపీ శివాజీ చౌహాన్

గార్ల, మార్చి 24 (యుదార్థవాది): గ్రామాల అభివృద్ధికి సర్పంచుల కృషి ఎంతో అవసరమని ఎంపీపీ శివాజీ చౌహాన్ పేర్కొన్నారు. గార్ల మండల కేంద్రంలోని స్ఫూర్తి కళామందిర్ ప్రజా పరిషత్ కార్యాలయం లో శుక్రవారం జాతీయ పంచాయతీ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ పంచాయతీ అవార్డులు 2021 2022 సంవత్సరానికి గానుపంచాయతీల వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సర్పంచులకు కార్యదర్శులకు దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మండల స్థాయి పురస్కారాలను ఎంపీపీ శివాజీ చౌహాన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపేదరికం లేని మెరుగైన జీవనోపాధి ఆరోగ్యకరమైన పైల్ ఫ్రెండ్లీ సరిపడా నీరు క్లీన్ అండ్ గ్రీన్ స్వీయ సమృద్ధ మైన మౌలిక సదుపాయాలు సామాజిక భద్రత కలిగిన గుడ్ గవర్నెన్స్ మహిళా స్నేహపూర్వక జల తొమ్మిది రకాల థీమ్ లలో ప్రతి థీమ్ నుంచి మంచి కార్యచరణ కలిగిన మూడు గ్రామపంచాయతీలను సెలెక్ట్ చేయడం జరిగిందని ముల్యూమ్ 8 చిన్న కిస్తెపురం 6 బుద్దారం 1 గార్ల 1 కోట్యా నాయక్ తండా 1 కేసిపురం 1 పెద్ద కిస్తెపురం 2 కీతపేట 3 సత్యనారాయణపురం 3 రాంపురం 1 ఇలా 10 గ్రామ పంచాయతీలకు గాను 27 పురస్కారాలను ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులకు కార్యదర్శులకు అందజేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో అనేక పథకాలను అమలు చేసి నిధులను సకాలంలో అందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని సర్పంచులు అభివృద్ధికి పాటుపడడంతో ప్రభుత్వం అవార్డులు అవార్డులు లభించడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడా ప్రజలకు తమ సేవలను అందించాలని కోరారు. జిల్లా స్థాయికి గార్ల సీతంపేట గ్రామ పంచాయతీలు సెలెక్ట్ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్రావు ఎంపీ ఓ రఫిని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్, మార్చి 24, (యదార్థవాది) ప్రతి నీటి బొట్టు ప్రగతికి మెట్టు అని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నీర్డాల భీరప్ప అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని లార్డ్స్ హైస్కూల్ జక్లెల్లగూడలో గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన‌ఈ కార్యక్రమానికి గాయత్రి ఫౌండేషన్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, గాయత్రి ఫౌండేషన్ మేనేజర్ ప్రమోద్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుమరుగై పోతున్న భూగర్భ జలాలను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన పైన ఉందని తెలిపారు. సేవ్ వాటర్- సేవ్ లైఫ్ అని విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి నీటి బొట్టును ప్రతి ఒక్కరు వృథా చేయకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నిర్దాల శ్రీలత, ప్రిన్సిపల్ నరేష్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అరుదైన వ్యాధికి చికిత్స

ఉప్పల్, మార్చి 24 (యదార్థవాది) అరునెలలుగా మొయా మొయా అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఒక యువ తెకి టివిక్; ఆసుపత్రి వైద్యుల విజయ వంతంగా శస్త్ర చికిత్స చేశారు. ఈ సందర్భంగా టివిక్; ఆసుపత్రిలో జరిగిన సమా వేశంలో ఆసుపత్రి చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ డా. శ్రీకాంత్ బొదాల మాట్లాడుతూ ఈ వ్యాధి బారిన పడిన వాళ్లకి తరుచూ మూర్ఛ రావడం, మొదడులో ఒక వైపు రక్తప్రసరణ తగ్గి శరీరం ఎడమ లేదా కుడిభాగంలో నీరసంగా ఉంటుందని తెలిపారు. పంశకారప్రసరంగా సంక్రమించే ఈ జబ్బుని హైదరాబాద్ లో అతి తక్కువ సంఖ్యలో ఆసుపత్రిలో మాత్ర మే అందుబాటులో వైద్యం చేస్తారని తెలిపారు. బైరెక్ట్ వ్యా స్కులర్ అనస్టోమోసిస్ అనే క్లిష్టమైన ప్రక్రియ ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. ఆసుపత్రిలో చేరిన బరో రోజు ఆసుపత్రినుంచి డిశార్జ్ చేసినట్లు తెలిపారు. ఏ ఇబ్బంది లేకుండా అన్ని పనులు చేసుకోవచ్చని తెలిపారు. ఆపరేషన్ చేసిన బ్రెయిన్ అండ్ స్పైన్ సర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల, డా.ఏ. రాజేష్, అనస్థీషియన్ డా. అయ్యాద్రెడ్డి తెలిపారు. క్లిష్టమైన సర్జరీ చేసిన విజయవంతంగా చేయడం వల్ల ఈ వ్యాధితో ఇబ్బందిపడుతున్న వారికి టివిక్; ఆసుపత్రి ద్వారా నిర్మించిన ఆసుపత్రి చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ డా. శ్రీకాంత్ బొదాల తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. అస్రా, కిషోర్ కుమార్, రైరెక్టర్ డా. కీర్తికర్ రెడ్డి , డా. దీపక్ రాజు, రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

హళ్ళిగూడ, మార్చి 24 (యదార్థవాది) సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమ లాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన చెక్కును సు ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లబ్ధిదారుడు కిరణ్ కుమార్ రూ రూ.52,000/-ల చెక్కును అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకానికి దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ మంజూరు అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుదుగు మహేందర్ రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఆర్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలి

శ్రీకాకుళం మార్చి 24 (యదార్థవాది) పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్ పేట మండలం రావివెంది గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పొరిలాపు భాస్కరరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో కలుసుకు జరిగింది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పోరిలాపు మాట్లాడుతూ నిస్సార్థ నాయకుడు ప్రజా సేవకుడు ఇజువలి నాయకుడు శాసన సభ్యులు అయితే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఆయనతో పాటు ఎల్ ఎన్ పేట మాజీ మండల అధ్యక్షులు వెలమ గోవిందరావు, మాజీ ఎంపీపీ చైర్మన్ కాగాన మన్మధరావు కొవిలాపు కృష్ణమూర్తి అంపిలి పోలి నాయుడు ముగుడ భద్రయ్య, కుంచాల బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంజీఆర్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కుమ్మ శేఖులుకు సన్మానం

కర్మాపూర్ మార్చి 24 (యదార్థవాది) ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న రైరాపూర్ సర్పంచ్ కుర్మ శేఖులు, నాగసాన్లి సర్పంచ్ అల్మా యిపేట ఎల్లంగ వెంకట్రావుపేట్, రాయిలాహూర్ గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ మండల స్థాయి జిల్లా స్థాయిలో పేరుపొందిన ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం సంతోషకర మన్నారు. గ్రామస్తులు శాలువా పూలమాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తునికి నల్ల పోచమ్మ రైరెక్టర్ దొంతుల దుర్గయ్య, ఆత్మ కమిటీ రైరెక్టర్ రాజు, గ్రామస్తులు ఉన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి మార్చి 24 (యదార్థవాది) అకాల వర్షాలతో జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో వ్యవసాయ, ఉద్యాన, విద్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, వివిధ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలతో జిల్లాలో జరిగిన పంట నష్టంకు సంబంధించి వెంటనే గ్రామం, మండలం వారిగా టీం లను ఏర్పాటు చేసి రైతుల వారిగా పంటల నష్టం వివరాలను సిద్ధం చేయాల న్నారు.ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.జిల్లాలో ఏ పంటలకు నష్టం వాటిల్లింది, ఎంతమంది రైతులు, ఎన్ని ఎకరాలలో నష్టం జరిగింది అన్న వివరాలను కలెక్టర్ ఆరా తీసారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఆయా అనుబంధ శాఖల అధికారులందరి సమన్వయంతో పరీక్షలు పకడ్బందీగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టామని విద్యాశాఖ అధికారి రాజేష్ పేర్కొన్నారు. ఏలాంటి పొరపాట్లకు తావివ్వమని తెలిపారు.ప్రభుత్వం సూచించిన నిబంధ నలు,సూచనలుప్రసరించి పాటించాలన్నారు.ఇంటర్, డిగ్రీ పరీక్షలలోను ఎలాంటి పొరపాట్లు జరగకుండా నకాపుగా జరిగేలా ఆయా అధికారుల చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. లేబర్ మొబిలైజే షన్ 50 శాతాన్ని దాటాలన్నారు. గ్రామపంచాయతీ, మండలం వారిగా లక్ష్యాలను నిర్దేశించుకుని కూలీల సంఖ్య పెంగేలా చూడాలన్నారు. ఉపాధి హామీలో చేపట్టిన ససి రోడ్డు పనుల పేనవంతం చేయాలని, బీటీ రెనువల్స్, ఎస్ఎన్ఏ లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయితీ రాజ్ ఇంజనీర్లకు సూచించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో అయిన పనులకు వెంటనే ఎఫ్ టిఓ ల ఆఫ్లోడ్ చేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారుల పనుల పేనవంతంగా పూర్తి అయ్యేలా దృష్టి సారించాల న్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, విద్య, వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహర్షులందరూ గొప్ప శాస్త్రవేత్తలు

శాస్త్రాముపై విశ్వాసమే శ్రద్ధ : వేంకటరెడ్డి

కర్నూలు మార్చి 24 (యదార్థవాది) ముగిసిన్లందరూ గొప్ప శాస్త్ర వేత్తలని, వారు మనకందించిన ప్రతి సందేశంలో పాటు ఆయా శాస్త్రాముపై విశ్వాసాన్ని కలిగి ఉండడమే శ్రద్ధ అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉష్మిక కర్నూలు జిల్లా శాఖ కార్యదర్శి హాబులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉష్మిక కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జెకు మండలం,జూనూతల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం గోహూజ, కుంకుమార్చన కార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆచారాలమైన ఉన్న అంతర్లలను వివరించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ధార్మిక ప్రవచనాలు, భజనలకు జూనూతల గ్రామంతో పాటు కె.ఎన్.పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. నేరవాద వాస్తవ్యులు వి.రా మసుబ్బారెడ్డి చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. అర్చకులు శేషగిరిరావు భక్తులందరితో గోహూజ, కుంకుమార్చన చేయించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు పోరెడ్డి భాస్కరరెడ్డి, అక్కిసాని సూర్యనారాయణ రెడ్డి, చల్ల శ్రీశైలారెడ్డి, మూరం ప్రకాశ్ రెడ్డి,యం.రామసు బ్బన్న, హరి సర్పోత్తమ రెడ్డి, భజన బృందం అధ్యక్షుడు బోయ నాగేంద్రుడు, ఎం.రామడు, చాకలి నారన్న, డి.వెంక టరమణ, గొల్ల కృష్ణుడు, కె.ఎన్.పల్లి భజన బృందం అధ్యక్షులు శివారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

పటాన్ చెరువులో పంచాయతీ పురస్కారాలు

పటాన్ చెరు మార్చి 24(యదార్థవాది) గ్రామ పంచాయతీ వ్యవస్థలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల మూలంగా ప్రతి గ్రామం అభి వృద్ధికి ప్రతికలగా నిలుస్తున్నాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన

ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధిలో పాటే పదాలి

పండిట్ దీన్ దయాల్ నతథ్ పంచాయతీ పురస్కారాల పంపిణీ కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 9 అంశాల్లో గ్రామ పంచా యతీలకు అందిస్తున్న ఉత్తమ అవార్డులో తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక గ్రామపంచాయతీలకు అవార్డులు రావడం సంతోషకరమన్నారు.పీఎం కేసేఆర్ ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం గ్రామాల రూపురేఖలు మారు స్తుందన్నారు. ప్రతి నిర్ధరయం ప్రజల ఆమోదం మేరకు తీసుకోవడంతో పాటు పూర్తి పారదర్శకతతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రతి పైసాను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డీఆర్డిఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య,డీపీఓ నరసింహా,ఎంపీ పీలు సుష్మా శ్రీ, దేవాసంద్, ప్రభిజ విజయభాస్కర్ రెడ్డి, ఐడీటీసీలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్,అత్త కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, డి ఎల్ ఓ ఓ నరేష్ రెడ్డి, ఎంపీటీఓ లు ఎస్ఎల్ మల్లికార్జున్,రాములు, చంద్ర శేకర్, ఎంపీటీలు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు,పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

గార్ల మార్చి 24 (యదార్థవాది) క్షయ వ్యాధి నిర్మూలనకు సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ డాక్టర్ అవినాష్ లు పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్యనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం నుండి వైద్య సిబ్బంది హెల్త్ సూప రైజర్లు ఎం ఎల్ హెచ్ పీ డాక్టర్లు ఏఎన్ఎం అశా కార్యకర్తలతో గార్ల పట్టణ పుర వీధుల గుండా తిరుగుతూ రెండు వారాలకు మించి దగ్గు కాసిన్న, టీబీ పై పోరాటం మనందరి బాధ్యత అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తూ వారావరణంలో పెరిగిపోతున్న దుమ్ము ధూళి కాలుష్యం వల్ల సంభవించే క్షయ వ్యాధి నిర్మూలించాలని క్షయ రహిత సమాజం అందరి బాధ్యత అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటిస్తే పూర్తిగా నయం చేయవచ్చు అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పనకరైనా క్షయ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వాసుపత్రిలో వెళ్లి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రెండు వారాలకు మించి దగ్గు జ్వరం రాత్రిపూట చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే కపం పరీక్షలు చేయించి కోలాలన్నారు. క్షయ వ్యాధికి మంచి మందులు అందుబాటులో ఉన్నాయని ధృడసంకల్పంతో మందు లను క్రమంగా వాడినట్లయితే పూర్తి తగ్గించుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరైజర్లు శ్రీహరి ఇన్సాయిల్ రాఘాస్వామి బుజ్జమ్మ ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాస్ ద్వారా ఉచిత పశు వైద్యశిబిరం

శ్రీకాళహస్తి మార్చి 24 (యదార్థవాది) శ్రీకాళహస్తిరేణిగుంట మండలం, బాలుపల్లి గ్రామం, మా మందూరు పంచాయితీలో, రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ద్వారా బాలుపల్లి, మందూరు పరిసర గ్రామాలలోని రైతులకు సంబం ధించిన అన్ని పశువులకు, జీవాలకు, కోళ్లకు, రేణిగుంట ఏరియా వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ ప్రవంతి సహకారంతోఈ నాడు నిర్వహించిన ఈ శిబిరానికి విశేషమైన స్పందన లభించడం జరిగింది. ఉచిత పశు వైద్య శిబిరానికి ఆవులు, ఎనుములు, మేకలు, గొర్రెలను తోడుకొని రావడం జరిగింది, తీసుకొచ్చిన అన్ని పశువులకు జీవాలకు వేసిన కాలానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలను తెలియ జేసి, వాటి ఆరోగ్యపరంగా అన్ని తనిఖీలు చేసి తగిన సూచలు, మందులు ఉచితముగా ఇవ్వడం జరిగింది. దీనితోపాటు వచ్చిన ప్రతి పశువుకి జీవానికి పురుగుల మందు తాగించడం, పిడుదు లకు సంబంధించి మందును స్ప్రే చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ లీడర్లు, ట్రస్టీలు, ట్రస్ట్ సిబ్బంది గోపాల మిత్రలు పాల్గొనడం జరిగింది .

కరీంనగర్ మార్చి 24(యదార్థవాది) ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అరెస్టును దీీన్ నాయకుడు బండి మల్లన్న యాదవ్ కరారి ఖండిస్తున్న కురుమ ఖండిస్తూ జేసరకుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ద్వారా వెలుగులోకి తెస్తూ వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను సంఘ టితం చేస్తూ కెసిఆర్ ప్రభుత్వం అసంబద్ధస్తున్న తప్పుడు విధానాలు చేసుకొతే పోలీసులతో అక్రమ అరెస్టు చేయిస్తారా. ఇది ప్రజాస్వామ్యమా లేకపోతే నియంత పాలనా ఆవ్వనిస్తాన్ కన్నా అధ్వానంగా మారింది. తెలంగాణలో ప్రశ్నించడం తెలంగాణ తెచ్చుకుంది నీళ్లు నిధులు నియామకాలు ఇవాళ వాటి మీద ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేసి జైల్లో పెడతారా. పార్టీలో అవినీతి సహించనన్న కేసీఆర్ రాజయ్య, ఈటెల రాజేందర్ మీద అవినీతిగాలు వస్తే వారిని వెంటనే బర్త రఫ్ చేశారు. మరి నీ కొడుకు నీ బిడ్డ విషయంలో ఎందుకు నువ్వు చొరవకం చేస్తున్నావ్ వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలి. ఇప్పటికైనా విలేకరుల మీద ప్రశ్నించే గొంతుకుల మీద దాడులు మానుకోవాలి ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తి చూపితే అణిచివేయాలని మాస్టి ఖబర్దర్ అంటూ హెచ్చరించారు.

జయప్రకాష్ కు ఉత్తమ అవార్డు

అల్లంపూర్ మార్చి 24 (యదార్థవాది) రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి సూపర్ వైజర్ గా పని చేస్తున్న జయప్రకాష్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన వరల్డ్ టిబి డే' కార్య క్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీమతి డాక్టర్ శశికళ, జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. జయప్రకాష్ కు ఉత్తమ అవార్డు రావడం పట్ల రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుదుబాబు, హెల్త్ సూపర్ వైజర్ హెల్త్ సూప రైజర్ స్టాఫ్ నర్స్ జయమ్మ,సెల్ఫ్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎమ్ లు సుజాత, సువర్ణ, శిరీష, తదితర వర్కర్లు తదితరులు తమ హర్షం ను వ్యక్తం చేశారు.

శ్రీరామ నవమి వేడుకలకు ఆహ్వానం

వరంగల్ మార్చి 24 (యదార్థవాది) వరంగల్ నగరంలోని శ్రీశ్వనాథ్ కాలనీలో శ్రీ అభయాంజనేయ దేవాలయంలో నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలకు రావాలని హనుమకొండ లోని గ్రేస్ హౌస్ లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు తప్పనిసరిగా రావాలని అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కర్ణె రవిందర్ కోరారు. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు చల్ల మల్ల సత్యనారాయణ కత్తి సాయిబ్యా ఏలుగ రవికుమార్ బందారి విద్యాసాగర్ కర్ణె వాసుదేవ్ సదానందం రాకేష్ జగదీశ్వర్ సురేందర్ దేవేందర్ సుధాకర్ సంపత్ యుక్కూరి తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల అవగాహన పెరగాలి

సర్పంచ్ బాదం వెంకటేష్

పెద్దేపు మార్చి 24 (యదార్థవాది) క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ బాదం వెంకటేష్ అన్నారు.పెద్దేపు మండల కేంద్రంలోని కొత్త సూగురు గ్రామంలో శుక్రవారం క్షయ దినోత్స వాన్ని పురస్కరించుకని సర్పంచ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆశ వర్కర్లు టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి నయమయ్యే వరకు సేవలందించాలని అన్నారు.బాధితులకు మంచి ఆహారం అందేలా సంపూర్ణ సహకారాన్ని అందించాలన్నారు.కార్యక్రమంలో ఏఎన్ఎం అనురాధ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఆశా కార్యకర్తలు నాగమణి, మంజుల,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే

పటాన్ చెరు మార్చి 24(యదార్థవాది) ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలో శిథిలావస్థకు చేరుకున్న పురాతన పాఠశాల భవనాలను తొలగించి నూతన భవన నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో జే కే ఫెన్నార్ సంస్థ సహకారంతో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులను శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పథకం ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.పటాన్ చెరు లో కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల మూలంగా ప్రభుత్వ విద్యా సంస్థలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అడ్మిషన్ల కోసం సిఫార్సులు చేయించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం జే కే ఫెన్నార్ సంస్థ నిధులు కేటాయించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్,మండల విద్యాధికారి రాథోడ్, జెకె ఫెన్నార్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ (హెచ్ ఆర్) శర్వన మార్గాండన్, డాక్టర్ సర్వేశ్, మోహన సుందరం,బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పల్, తదితరులు పాల్గొన్నారు.

కొండ పోచమ్మకు ఎమ్మెల్యే పూజలు

శంకర్ పల్లి మార్చి 24 (యదార్థవాది) కొండ పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.శుక్రవారం శంకరపల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ లో నూతనంగా నిర్మించిన కొండ పోచమ్మ దేవాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మికత తోనే మనసుకు ప్రశాంతత దొరుకుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.ఈ సందర్భంగా కొండ పోచమ్మ ఆలయాన్ని నిర్మించిన భానురి కృష్ణను అభినందించారు.ఈ కార్యక్రమంలో మర్కెట్ కమిటి చెర్మన్ పాపారావు మునిసిపల్ కౌన్సిలర్లు శంకరపల్లి మునిసిపల్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు వాసుదేవ్ కన్న శంకరపల్లి మర్కెట్ కమిటి చెర్మన్ రాజు నాయక్ ,బుల్కాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి ,నాయకులు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదగాలి

చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి

శంకర్ పల్లి మార్చి 24 (యదార్థవాది) విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని శంకర్ పల్లి మున్సిపల్ చైర్పర్సన్ సాత విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం శంకరపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న కస్తూర్బగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచిగా చదువు కొని మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. విద్య ఉంటే ఎక్కడైనా సాధించవచ్చు అని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మధుర వేణి చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ని శాలువలతో సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీలకు అవార్డుల ప్రధానం

తూప్రాన్ మార్చి 24(యదార్థవాది) తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గడ ముత్యంరెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ శాఖల పరంగా జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదికలను శాఖల అధికారులు సమర్పించడం జరిగింది. ముఖ్యంగా మాతా శిశు సంక్షేమ శాఖ, పశుసంవర్ధక శాఖ, విద్యుత్ శాఖ, వైద్యశాఖ, విద్యాశాఖ, నీటి వనరుల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, వివిధ శాఖలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు అంశాలను తెలియజేయడం జరిగింది.ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి మాట్లాడుతూ ఒక గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు ఉండాలంటే ఆ ఊరి సంబంధిత చెరువు పరిశుభ్రంగా ఉండాలి. సాగునీరు, తాగునీరు, గ్రామానికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఈ చెరువుల ద్వారా వాడుకోవడానికి వీలుగా ఉంటుందని విద్య, వైద్యం, గ్రామంలో మౌలిక వసతులు, అద్భుతంగా ఉన్నాయంటే ఆ గ్రామం ఆదర్శ గ్రామంగా ఉంటుందని దీనిపై గ్రామ సర్పంచులు, సెక్రెటరీలు కంకణ భద్దులై పని చేయాలని శాఖల పరంగా పెండింగ్ లో ఉన్న ప్రతి పనిని అతి త్వరలో పూర్తిచేసి నివేదిక సమర్పించాలని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డి స్వప్న, వైస్ ఎంపీపీ, శరణ్య, డి ఎల్ పి ఓ. శ్రీనివాసరావు, అధికారి గంగమల్లు, అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామ సర్పంచులు, సెక్రెటరీలు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రచారం

మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

మహబూబ్ నగర్ మార్చి 24(యదార్థవాది) మహబూబ్ నగర్ జిల్లా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు మహా బ్రాండ్ పేరుతో ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ఎక్సైజ్,క్రీడలు ,సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి .శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎక్స్పో ప్లాజాలో నాబార్డ్ ద్వారా ఏర్పాటు చేసిన నాబార్డు మహా గ్రామీణ మేళాను మంత్రి ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మహిళా సంఘాల సభ్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ ప్రదర్శనలు నిర్వహించిన గద్వాల్, నారాయణపేట, కొత్తకోట, చీరలతో పాటు, వారు తయారుచేసిన తినుబండారాలను ప్రదర్శించే వారని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా ఏర్పాటైన తర్వాత మహా బ్రాండ్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా ,అమెజాన్ ఫ్లిప్ కార్ట్ ద్వారా ఆన్లైన్ అమ్మకాలను కొనసాగించడం జరిగిందని, మహిళలు ఇంట్లో కూర్చుని తయారుచేసిన నాణ్యమైన ఉత్పత్తులను హైదరాబాద్లోనే కాకుండా ఇతర దేశాలలో సైతం అమ్మే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు అనేక రకాల ఉత్పత్తులను చేస్తున్నారని, మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇవ్వడంలో భాగంగా ఒక్క మహబూబ్నగర్ జిల్లాలో ఈ సంవత్సరం మహిళా సంఘాలకు 308 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు .గడిచిన 8 ఏళ్లలో సుమారు 1000 కోట్ల రూపాయలు ఇచ్చామని వెల్లడించారు. మార్కెటింగ్ వ్యవస్థ పటిష్టం చేసినట్లయితే మహిళలు తయారుచేసిన వస్తువులకు మరింత మార్కెటింగ్ లభించడమే కాకుండా ,లాభసాటిగా ఉంటుందన్నారు. నాబార్డు ద్వారా మహిళా సంఘాల ఉత్పత్తులకు చేయూతనిచ్చి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. జిల్లాలో పేదరికం, అసమానతలు తొలగి పోయి అందరూ సమానంగా ఎదగాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించడంలో భాగంగా దివిటీపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న ఐటీ కారిడార్ లో దళిత బంధు సహకారంతో 5.6 కోట్ల రూపాయలు పెట్టడం ద్వారా మినీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు వస్తే సహకరిస్తామని తెలిపార. అంతేకాకుండా త్వరలోనే శిల్పారామం ప్రారంభం అవుతున్న దృష్ట్యా అక్కడ కూడా పూర్తి నాణ్యమైన ఉత్పత్తులను ఏర్పాటు చేసుకునేందుకు స్టాల్స్ ఏర్పాటు చేస్తామని, గద్వాల్, నారాయణపేట్, కొత్తకోట వంటి పట్టుచీరలతో పాటు, ఇంకా ఇతర ఉత్పత్తులను ఏర్పాటు చేసుకునేందుకు ఉన్న అవకాశాల పై ప్రణాళిక తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో మహా బ్రాండ్ ఉత్పత్తులను పెద్ద ఎత్తున ప్రోత్సహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. నాబార్డ్ ద్వారా మహిళలు మరిన్ని కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించి ఎక్కువ మంది ప్రదర్శనకు వచ్చి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాబార్డ్ డిడిఎం ఎంవి విఎస్ శ్రీనివాస్, ఎల్ డి ఎం కాల్వ భాస్కర్ ,ఏపీ డి శారద ,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ నగర్ వాసులకు పట్టాలు ఇవ్వాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాల మల్లేష్

బోడుప్పల్ మార్చి 24 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 58 ప్రకారం మేడిపల్లి సర్వే.నెం 48 భగత్ సింగ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న పేదలందరికీ పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం భగత్ సింగ్ నగర్ లో మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో, లక్ష్మి అధ్యక్షతన జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఎన్ బాలమల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగమును కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రం సంబంధ వర్గాలు ఆందోళన చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత కెసిఆర్ ప్రభుత్వం 2014లో ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదలందరికీ 58 జీవో లో ప్రకారం ఇండ్ల పట్టాలు ఇస్తామని ప్రకటించారు. మేడిపల్లి సర్వే.నెం 48 లో 2007 సంవత్సరంలో పేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. అనేకసార్లు పేదలకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ఆర్డీవో ,తాసిల్దార్లకు 58 జీవో ప్రకారం ఆన్లైన్లో అప్లై చేసుకోమని అధికారుల సైతం తెలియజేశారు. విచారణ జరిపి పేదలకు పట్టాలు ఇస్తామని ప్రకటించి నప్పటికీ నేటికీ పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే పేదలకు పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మేడిపల్లి మండలంలో ప్రభుత్వ భూములు అన్యాకాంతం అవుతున్న రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

మార్చ్ 28న మేడిపల్లి మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా

భగత్ సింగ్ నగర్ పేద ప్రజలకు జీవోలో 58 ప్రకారం పట్టాలు మరియు డబల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వాలని, మేడిపల్లిలో ప్రభుత్వ భూములను పరిరక్షిత్ చాలని మార్చి 28న మేడిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్ పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి డి జి సాయిల్ గౌడ్ ప్రసంగిస్తూ పేదలకు ఇళ్లస్థలాలు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పరిస్థితి ఉన్నవారికి ప్రభుత్వం ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్ దశరథ, ఆర్ కృష్ణమూర్తి, శంకర్, శంకర్ రావు బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు వి బి బాలరాజ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ప్రమీల, ఏఐటియుసి మండల కార్యదర్శి దండు రమేష్, మేడిపల్లి మండల బి కే ఎం యు అధ్యక్ష కార్యదర్శులు బి బలయ్య, కే మహాలక్ష్మి మండల మహిళా సమైక్య కార్యదర్శి, అధ్యక్షులు సిహెచ్ మాధవి, జ్యోతి, నాగరాజు, బికేఎంయు రాష్ట్ర కౌన్సిల్ నాయకురాలు యాదమ్మ, మండల సిపిఐ నాయకులు ఇస్తారి, మహేశ్వరి చంద్రయ్య,సోమరాజు,పి ఆండాలు మేకల లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బేడ బుడగ కులస్తుల అభివృద్ధికి కృషి

మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్,మార్చి 24(యదార్థవాది) రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మహబూబ్నగర్ పురపాలక సంఘం పరిధిలోని 17వ, 35 వ వార్డు లలో ఉన్న బేడ బుడగ జంగల ఐక్యత సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మహబూబ్నగర్ అభివృద్ధికి చేస్తున్న కృషి పట్ల ఆకర్షితులై అధికార బిఆర్ఎస్ పార్టీ లో సుమరు 200మంది బేడ బుడగ జంగల కులస్తులు కౌన్సిలర్లు జంగమ్మ పాపారాయుడు జాజిమొగ్గ నరసింహులు బి ఎన్ బాలరాజు, బి ఎన్ చెన్నయ్య, సిరిగిరి రవి, సిరిగిరి విజయ్, సిరిగిరి శ్రీను , పారిజాతం ఆధ్వర్యంలో వచ్చిన ప్రజలు బి. ఆర్. ఎస్ పార్టీలో చేరారు. బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన బెడ బుడగ జంగల కులస్తులకు రాష్ట్ర మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ పార్టీ కండువను వేసి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో బేడ బుడగ జంగల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. బేడ బుడగ జంగాలు కులస్తులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఆత్మగౌరవంతో జీవించేలా మహబూబ్ నగర్లోని ఉన్న బుడగ జంగాల కులస్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు. బేడ బుడగ జంగాల కులస్తులకు సామాజిక భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలను ఈ ఐక్యత సమావేశంలో ప్రకటించారు. పట్టణంలో నిర్మిస్తున్న బేడ బుడగ జంగాల భవనానికి మరో 10 లక్షల రూపాయలను ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, కౌన్సిలర్ నరేందర్, గొల్ల కృష్ణయ్య, వడ్డే యాదయ్య, సోమ్లా నాయక్, వడ్డే శాంతయ్య, జంగాల రవి, గంగారాం, సాకలి రమేష్, కుమ్మరి నరసింహా, రామచంద్రయ్య గౌడ్ ,వడ్డ శీను, అశోక్, సిరిగిరి లింగరాజు, గోవర్ధన్ నాయక్ ,మేకల ఆంజనేయులు ,కనగంటి కృష్ణయ్య, వడ్డే పెంటయ్య, టిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజానికి కృషి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీ ప్రసన్న

అనంతగిరి మార్చి 24 (యదార్థవాది) మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరంలో క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ 2025 సంవత్సరం క్షయ వ్యాధి రహిత సమాజాన్ని స్థాపించాలన్న లక్ష్యంతో సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేస్తున్నట్లు తెలియజేశారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రిలో లభించు ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యులు డాక్టర్, నాయక్ డాక్టర్ రాగ మౌనిక మహేశ్వరి రత్న మేరీ శైలజ, మహేష్, కళావతి, విజయ్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు అవార్డులు

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నర్సాపూర్ మార్చి 24 (యదార్థవాది) పట్టుదలతో పనిచేసినప్పుడే అనుకున్నది సాధిస్తామని ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో నర్సాపూర్ నియోజకవర్గంలోనే అధికంగా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి అవార్డులు అందజేశారు. మండలంలో 29 గ్రామపంచాయతీలకు గాను 19 గ్రామ పంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికయ్యాయి. అత్యధికంగా రాయిలాపూర్ 5, వెలమ కన్నా 4 అవార్డులు అందుకున్నారు. పేదరిక నిర్మూలన, ప్రజా ఆరోగ్యం, చైల్డ్ ఫ్రెండ్లీ, రక్షిత మంచినీరు, మౌనిక వసతులు, సాంఘిక సంక్షేమం, క్లీన్ అండ్ గ్రీన్ తోపాటు ఇతర పనులలో మెరిట్ ఉన్న పంచాయతీలకు అవార్డులు అందజేశారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమంలో సర్పంచులు కష్టపడి పనిచేసిన దానికి ఫలితంగానే అవార్డులు కైవసం చేసుకున్నారన్నారు. పోటా పోటీపడి గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కార్యదర్శుల కృషి చాలా ఉందన్నారు. ఐకెపి సిబ్బంది ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాలాభిషేకం చేశారు. మహిళా రుణాల కోసం డబ్బులు విడుదల చేస్తామని, మహిళలు రుణాలు పొంది అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు, జడ్పిటిసి కవిత, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచులు , కాంతారావు, రాజు, ఎల్లం, ఆమర్ సింగ్, నల్ల పోచమ్మ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, లింగం గౌడ్, సెక్రటరీలు ఉన్నారు.

ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం

శివానంద్ నగర్ వాసులకు ఎమ్మెల్యే కాలేరు హామీ

గోల్నాక మార్చి 24(యదార్థవాది) మూసీ సర్ ప్లస్ నాలా ప్రాంతంలో నిర్మించే రిటైనింగ్ వాల్ కారణంగా ఇళ్ళు కోల్పోతున్న శివానంద్ నగర్ వాసులకు త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. శుక్రవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో నల్లకుంట డివిజన్ శివానంద్ నగర్ మూసీ సర్ ప్లస్ నాలా ప్రాంతంలో నిర్మించే రిటైనింగ్ వాల్ కారణంగా ఇళ్ళు కోల్పోతున్న స్థానికులతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. హైదరాబాద్ లోని మూసి సర్ ప్లస్ నాలా నుండి టాంక్ బండ్ వరకూ చుట్టుపక్కల నివసించే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రిటైనింగ్ వాల్ ను నిర్మించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నేపథ్యంలో శివానంద్ నగర్ లో కొంత మంది నివాసాలకు ఇబ్బంది కలగనున్న దృష్ట్యా వారికి నష్టపరిహారం అందించనున్నామని ఎమ్మెల్యే ప్రకటించారు.వారు ప్రసుతం ఉంటున్న నివాస కట్టడం విలువతో పాటుగా వారి భూమి విలువను కూడా జోడించి, త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి సాయిబాబా అధికారులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా నర్సంపల్లి

తూప్రాన్ మార్చి 24 (యదార్థవాది) తూప్రాన్ మండలంలోని నర్సంపల్లి గ్రామం అభివృద్ధి పనుల్లో మండలంలో మూడవ స్థానంలో ఉండడం వలన సంబంధిత అధికారులు ఆదర్శ గ్రామంగా ఎన్నిక చేసి గడ మత్యంరెడ్డి చేతుల మీదుగా మూడవ స్థానంలో అవార్డు అందుకుంది. మొదటి స్థానంలో మల్కాపూర్ రెండవ స్థానంలో కోనాయిపల్లి ఉన్నాయి. ముఖ్యంగా గ్రామాభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటును అభివృద్ధిలో తమ వంతు కృషిని అందించిన సర్పంచ్ కత్తుల సత్యనారాయణ సెక్రటరీ స్వాతి లు. వీరు అహర్నిశలు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి పనులు పల్లె ప్రకృతి, వనం, వైకుంఠధామం, సగ్రిగేషన్ లు, గ్రామంలో నీటి వనరులు, సిసి రోడ్లు, స్కూలు, ఎంతో చక్కగా ఏర్పాటు చేసి ముందుకు తీసుకెళ్లినందుకు మూడవ స్థానం అవార్డును అందుకున్నారు. వీరిని పలువురు అధికారులు, సర్పంచులు శాలువాతో సన్మానం చేసి సత్కరించి అభినందించారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.